


తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

## నిజామాబాద్

ఆదివారం 11 ఫిబ్రవరి 2024 పేజీలు 8


# ప్రజాసంక్షేమానికి అనుకూలమైన బడ్జెట్

### ◆ ఆర్థిక మంత్రి భట్టిని ప్రశంసించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**నిజామాబాద్, ఫిబ్రవరి 10( ప్రజాజ్యోతి )**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ) సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ శనివారం అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను సమగ్ర సంక్షేమంగా అభివర్ణించారు. "రూ. 2,75,891 కోట్ల బడ్జెట్‌లో, రూ. 98,645 కోట్లు సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించబడ్డాయని కొనియాడారు. ఇది మొత్తం బడ్జెట్‌లో అపూర్వమైన 35.81% ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీల సంక్షేమం కోసం కేటాయించబడిందని,అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రటేరియట్‌లోని మీడియా పాయింట్‌లో విలేకరుల సమావేశంలో షబ్బీర్ అలీ మాట్లాడుతూ మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, యువ వికాసం, చేయూతతో కూడిన అభయ హస్తం (ఆరు హామీలు) అమలు కోసం 53,196 కోట్ల రూపాయలను ప్రతిపాదించినట్లు ఆయన వివరించారు. ఈ హామీల లబ్ధిదారులలో అత్యధికంగా 90-95% మంది షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు మరియు మైనారిటీలకు చెందినవారని,రాష్ట్ర మొత్తం జనాభాలో దాదాపు 85% మంది ప్రభావవంతంగా లబ్ధి పొందుతున్నారని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. కొనసాగుతున్న సంక్షేమ పథకాలను నిరంతరం అమలు చేసేందుకు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ సంక్షేమానికి ప్రత్యేక కేటాయింపులు చేసిందని,రూ. 21,874 కోట్లు ఎస్టీ సంక్షేమం - రూ.13,313 కోట్లు మైనారిటీల సంక్షేమం- రూ.2,262 కోట్లు, బీసీ సంక్షేమం- రూ.8,000 కోట్లు. పథకాలను సమగ్రంగా పరిశీలించి అవసరమైన మేరకు అదనపు నిధులు కేటాయించేందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంకల్పించడం పట్ల షబ్బీర్ అలీ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తిరుగులేని నిబద్ధతను



బడ్జెట్ ప్రసంగం పునరుద్ఘాటిస్తున్నదని ఆయన ఉద్ఘాటించారు. రైతు వరంగల్ డిక్లరేషన్, హైదరాబాద్‌లో యూత్ డిక్లరేషన్, చేవెళ్లలో ప్రకటించిన ఎస్సీ-ఎస్టీ డిక్లరేషన్, కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్, హైదరాబాద్‌లో మైనారిటీ డిక్లరేషన్ వంటివి అందులో ఉన్నాయన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టుకు రూ. 1,000 కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. హైదరాబాద్‌లోని పాతబస్తీలో అభివృద్ధిని వేగవంతం చేయడంతోపాటు ఉపాధిని పెంపొందించేందుకు దాని సామర్థ్యాన్ని ఎత్తిచూపారు. పాతబస్తీలో మెట్రో రైలు ప్రాజెక్టుకు ఖర్చుతో సహా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగానికి రూ.11,692 కోట్లు కేటాయించామని చెప్పారు. అదనంగా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి రూ. 774 కోట్లు కేటాయించడం వల్ల మలక్‌పేటలో ప్రతిపాదిత ఐటీ టవర్‌ల నిర్మాణం వేగవంతం అవుతుందని అన్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత సాధారణ బడ్జెట్‌లో గణనీయమైన మార్పులను ఊహించవచ్చని, అయితే భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను ఎలా అమలు చేయనుందనే దానిపై ఓట్ ఆన్ అకౌంట్ విస్తృత ప్రివ్యూను అందిస్తుంది అని షబ్బీర్ అలీ సూచించారు.

## ఫైనల్ చేరిన బాక్సర్ నిఖత్ జారిన.



**నిజామాబాద్ ప్రజాజ్యోతి అర్బన్ ఫిబ్రవరి 10:**

బల్గేరియా సోఫియాలో జరుగుతున్న75వ స్ట్రాండ్జా అంతర్జాతీయ బాక్సింగ్ టోర్నమెంట్‌లో నిజామాబాద్ జిల్లాకు చెందిన నిఖత్ జరీన్ సత్తా చాటారు. సెమీ ఫైనల్‌లో బల్గేరియాకు చెందిన బాక్సర్ చుకానొవ్ జలాటిస్ల పై 5-0 తో గెలిచి ఫైనల్లోకి ప్రవేశించింది. ఆమె విజయం పట్ల జిల్లా ఒలింపిక్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ఈగ సంజీవ రెడ్డి, బొబ్బిలి నర్సయ్య, జిల్లా ఒలింపిక్ సంఘ చైర్మన్ అంద్యాల లింగయ్య,జిల్లాలోని పలు క్రీడా సంఘాలబాధ్యులు , వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు అభినందనలు తెలుపుతూ ఫైనల్ లో కూడా విజయం సాధించలని అన్నారు.

## 15వఆర్థిక సంఘం నిధుల అభివృద్ధి పనుల కు జిల్లా పరిషత్ ఆమోదం

### కామారెడ్డి జిల్లా పరిషత్ చైర్పర్సన్ దఫేదర్ శోభ రాజు



**కామారెడ్డి, ఫిబ్రవరి 10, ( ప్రజాజ్యోతి)**

వచ్చే ఆర్థిక సంవత్సరంలో 15 వ ఆర్థిక సంఘం నిధుల క్రింద చేపట్టవలసిన పనులపై రూపొందించిన ఆర్థిక ప్రణాలికను సభ ఏకగ్రీవంగా తీర్మానించిందని కామారెడ్డిజిల్లా పరిషద్ చైర్ పర్సన్ ధఫెదర్ శోభ అన్నారు. శనివారం కలెక్టర్ లోని ప్రధాన సమావేశ మందిరంలో 2024-25 సంవత్సరంలో 15 ఆర్థిక సంఘం క్రింద వచ్చిన 2 కోట్ల 90

మిగతా2లో..

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### జడ్పీ చైర్మెన్ విఠల్ రావు

**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఫిబ్రవరి 10**

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే అనారోగ్యాలకు దురమవుతామాని జిల్లా పరిషత్ చైర్మెన్ విఠల్ రావు అన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా శనివారం మాక్లూర్ మండలం ముత్యంపల్లి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ విఠల్ రావు పాల్గొన్నారు. గ్రామాలలో గల మురికి కాల్వలను శుభ్రంగా ఉంచాలన్నారు. పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ముత్తేన్న,ఎంపిడిఓ క్రాంతి,మాజీ సర్పంచ్,తదితరులు పాల్గొన్నారు.




ప్రతి అక్షరం - ప్రజల కోసం

ప్రజాజ్యోతి

తెలుగు దినపత్రిక

జర్నలిస్టులు కావలెను

మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...

ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.

- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.

నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను. నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్‌వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.

www.prajajyothinews.com www.epaperprajajyothinews.com

సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305

# 15వఆర్థిక సంఘం నిధుల అభివృద్ధి పనుల కు జిల్లా పరిషత్ ఆమోదం

(మొదటిపేజీ తరువాయి..)
లక్షల 4 వేల తో చేపట్టవలసిన పనులపై జిల్లా పరిషద్ ప్రత్యేక సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా పరిషద్ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, జెడ్పి ముఖ్య కార్యనిర్వహణాధికారి సాయ గౌడ్, జెడ్.పి .టి.సి . సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భముగా శోభ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులలో 60 శాతం టైడ్ గ్రాంట్ గా కోటి 74 లక్షల 2 వేలతో పారిశుద్యం, మంచినీటి పనులు చేపట్టుటకు సభ తీర్మానించిందని అన్నారు. అదేవిధంగా 40 శాతం అన్ -టైడ్ గ్రాంట్ క్రింద కోటి 16 లక్షల 2 వేల రూపాయలతో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, గ్రంధాలయాలు, శౌచాలయాలు, కిచెన్ షెడ్లు, ఆర్.ఓ. ప్లాంట్లు, సి.సి. రోడ్ల వంటి పనులు చేపట్టుటకు జిల్లా పరిషద్ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్ ప్రతిపాదిస్తూ తీర్మానము ప్రవేశ పెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారని అన్నారు.

## ప్రెసిడెన్సీ పాఠశాల 28వ వార్షికోత్సవం.

**నిజామాబాద్ అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 10:**





వినాయక నగర్ లో గల ప్రెసిడెన్సి ప్రాథమిక పాఠశాలలో 28వ వార్షిక దినోత్సవ వేడుకలు భూమా రెడ్డి ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. నర్రా రామారావు, శ్రీమతి నల్ల శ్రావ్య విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథి నర్ర రామారావు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనము నుండి క్రమశిక్షణ, చక్కని విద్య ఆడపిల్లలు కూడా మగ పిల్లలతో సమానంగా అన్ని రంగాలలో రాణిస్తున్నారని వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సాధిస్తారని ఇలాంటి పాఠశాలలో తల్లిదండ్రులు చదివించడం పిల్లల అదృష్టమని ఆరు చదువుతోపాటు సంస్కారం నేర్చుకొని భవిష్యత్తును బంగారు బాటలు మారుతుందని పాఠశాల చైర్మన్ సమంతను మరియు పవన్ కుమార్ ను ఎంతో అభినందించారు. అనంతరం విద్యార్థులకు పాఠశాలలో జరిగిన ఆటల పోటీలలో మరియు చదువులో చక్కగా రాణిస్తున్న మెడల్స్ బహుమతులు అందజేశారు. తర్వాత చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు, కళాకృతులను ఏర్పాటు చేశారు కొన్ని రకాల ఫుడ్ స్టాల్స్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది, వాటి ద్వారా వచ్చిన డబ్బులను సేవా సంస్థకు డొనేట్ చేయడం జరిగిందని తెలిపారు.ఈ ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శమంత రెడ్డి, ప్రిన్సిపల్ పవన్ కుమార్ మరియు పాఠశాల సిబ్బందివిద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సెపక్ తక్రా జిల్లా కార్యదర్శి జన్మదిన వేడుకలు.

**నిజామాబాద్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 10:**
నిజామాబాద్ జిల్లా ఒలింపిక్ సంఘ అధ్యక్షులు ఈగ సంజీవ రెడ్డి స్వ గృహం లో జిల్లా సెపక్ తక్రా ప్రధాన కార్యదర్శి జిల్లా ఒలింపిక్ అస్సోసియేటెడ్ ఉపాధ్యక్షులు గాధరి సంజీవరెడ్డి జన్మదిన సందర్భంగా జిల్లా ఒలింపిక్ సంఘము అధ్యక్ష, కార్యదర్శులు ఈగ సంజీవరెడ్డి, బొబ్బిలి నర్సయ్య సెపక్ తక్రా రాష్ట్ర అధ్యక్షులు నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా జిల్లా ఒలింపిక్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఆయురారోగ్యలతో బాగుండాలని సెపక్ తక్రా మరియు వాలీబాల్ కు సంజీవరెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు. మున్ముందు కూడా క్రీడాకారుల అభివృద్ధి కి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా డి సి ఎం ఎస్ డైరెక్టర్ చంద్ర శేకర్ రెడ్డి, ఈగ నర్సారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాల్ రెడ్డి, మార్టిన్, కబడ్డీ కోచ్ మీసాల ప్రశాంత్ కుమార్,మోపాల్ ఎంపిటీసీ ముత్తెన్న, గోపాలరెడ్డి, సయ్యద్, నవనీత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ నరసింహారావు

**నిజామాబాద్ అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 10:**
ఆర్థిక సంస్కరణల పితామహుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు మరియు, భారత మాజీ ప్రధానమంత్రి వర్యులు యువన్ గత నేత పీవీ నరసింహారావు కి భారత ప్రభుత్వం భారతరత్న బిరుదు ఇవ్వడం పట్ల ఓసి సంక్షేమ సంఘం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తరఫున ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈరోజు పట నిజాంబాద్ జిల్లా హెడ్ క్వార్టర్లు పీవీ నరసింహారావు విగ్రహానికి పూలమాలతో సత్కరించి వారిని ఈ సందర్భంగా స్మరించుకోవడం జరిగింది ఈ యొక్క అరుదైన భారతరత్న బిరుదుని తెలంగాణ ముద్దుబిడ్డ పీవి నరసింహారావు కి రావడం తెలంగాణ జాతి గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా కొనియాడారు కేంద్ర ప్రభుత్వం లో పెండింగ్ లో ఉన్నటువంటి పోస్టల్ స్టాంప్ ని కూడా త్వరలో విడుదల చేయాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి గుర్తు చేశారు. రాష్ట్రంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కూడా పీవీ నరసింహారావు సేవలు గుర్తించి జాతి గర్వించే విధంగా



తెలంగాణ ప్రజల గుండెల్లో ఈ భూమి ఆకాశం ఉన్నన్ని రోజులు గుర్తుండే విధంగా పీవీ నరసింహారావు, కోసం చిరస్మరణీయం ఉండే విధంగా గుర్తింపు నివ్వాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. కుటుంబ పరంగా రాజకీయాలకు సంబంధం లేని వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రిగా దేశ ప్రధానిగా కావడం తెలంగాణ జాతి గర్వించదగ్గ విషయం ఆయన సేవలకు మునుముందు కూడా మంచి గుర్తింపు ఉండే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓసి సంక్షేమ సంఘం ఉమ్మడి నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి జిల్లా కమిటీ కార్యదర్శి కొలవి అనిల్ కుమార్ జిల్లా నాయకులు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళపై జరిగిన దాడి పై నాయకులతో చర్చలు జరిపారు

### రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**కామారెడ్డి, ఫిబ్రవరి 10, (ప్రజాజ్యోతి )**
కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం ఇస్సన్నపల్లి గ్రామంలో దళిత మహిళాపై మూడు రోజుల క్రితం జరిగిన దాడి విషయంపై కామారెడ్డిజిల్లా కేంద్రంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో దళిత సంఘాల నాయకులతో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య మాట్లాడారు. అనంతరం సఖీ కేంద్రంలో ఉన్న బాధిత మహిళతో మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో వెంకటయ్య మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో గత మూడు రోజుల క్రితం దళిత మహిళాపై జరిగిన దాడి చాలా బాధాకరం, దుర్మార్గమైన చర్య అని అందరూ ముక్త కంఠంతో ఖండించాల్సిన చర్య అని అన్నారు. ఈ సమాజంలో ఇధి ఒక్క మాయని మచ్చ అని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగించి దోషులను కటినంగా శిక్షించాలని కోరారు. ఇప్పటికే కొంత మందిని రిమాండ్ చేయడం జరిగిందని, మిగతా వారిని కూడా రిమాండ్ చేయాలని పోలీసు శాఖ వారిని కోరామని



తెలిపారు. ఈ ఘటనను అన్ని దళిత సంఘాలు ఖండిస్తున్నాయని అన్నారు. ఈ విషయంపై ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందించి బాధితురాలికి ఉపాధి కల్పించే విధంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్, అన్ని దళిత సంఘాలు అండగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నేనావత్ రామ్ బాబు నాయక్, జిల్లా జడ్పి వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు, తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుసేగం భూమయ్య, బీఎస్పీ పార్టీ రాష్ట్ర నాయకులు బాలరాజ్, ఎమ్మార్పీఎస్ మహిళ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ముప్కాల్ లో ఘనంగా కుంభాభి షేకం

ముప్కాల్ : మండల కేంద్రం లోని శాలివాహన(కుమ్మరి) సంఘానికి చెందిన శ్రీ లక్ష్మి నర్సింహాస్వామి ఆలయంలో శనివారం కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు.అనంతరం స్వామివారికీ అభిషేకం నిర్వహించారు.భక్తులకు అన్నదానకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరిసంఘం సభ్యులు శ్రీనివాస్,భూమయ్య,రవి, నరేంధర్,సుఖీదాస్,క్రాంతి,గణేష్,రాహుల్,రంజిత్,రాజేశ్వర్,మనోజ్, గంగరాజం తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్




**నిజామాబాద్ అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 10:**
నిజామాబాద్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో షీ-టీం ల యొక్క ప్రాముఖ్యతను పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా త్రీ టౌన్ ఎస్సై ప్రవీణ్ గారు విచ్చేసి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని మహిళల రక్షణ మరియు భద్రత కొరకు 2014 అక్టోబర్ 24వ తేదీన షీ-టీం ల ను ప్రారంభించడం జరిగింది. విద్యార్థినిల పట్ల వేధింపులు మరియు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే పోకిరిలను అరెస్టు చేసి చట్ట ప్రకారంగా శిక్షించటం మరియు ఈవ్ టీజర్ల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్ పిలిపించి వారి సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం మరియు పట్టుబడితే వారిపైన నిర్భయ కేసును నమోదు చేయటం షీ టీం యొక్క ముఖ్య ఉద్దేశము. షీ టీంలో ఫిర్యాదు చేయాల్సిన వారు 100 మరియు 1930 నంబర్ లకు ఫిర్యాదు చేయవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ అధ్యక్ష కార్యదర్శులు భూలోకం విజయకాంతరావు మరియు బంగారు వీర బ్రహ్మం,ప్రాజెక్టు చైర్మన్ కోటగిరి చంద్రశేఖర్, కళాశాల అధ్యాపకులు ఫణి మరియు రామచందర్ మరియు షీ టీం కానిస్టేబుళ్లు నాగరాజు ,హరిత పాల్గొనడం జరిగింది.

## జిల్లా పాలిటిక్నిక్ కళాశాల విద్యార్థులు మొదటి స్థానం.

**నిజామాబాద్ అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 10:**
హైదరాబాదులోని జేఎన్టీపి రామంతాపూర్ కళాశాలలో సృజన టెక్ పేస్ట్ స్టేట్ లెవెల్ 2023-2024 సంవత్సరంకుగాను తెలంగాణ రాష్ట్రంలోని 11 కళాశాల చెందిన విద్యార్థులుపాల్గొనడం జరిగింది. ఇందులో నిజాంబాద్ జిల్లాకు చెందిన కేంద్ర ప్రభుత్వ మొదటి స్థానం నిలిచారని కళాశాల ప్రిన్సిపల్ శ్రీరామ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా కంప్యూటర్ విభాగానికి చెందిన ఐదుగురు విద్యార్థులు యూట్యూబ్ క్వారీ సొలవింగ్ అనే సాఫ్ట్వేర్ను రూపొందించారు. నిజామాబాద్ ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాలకు యన్ బి ఏ గుర్తింపు పొందిన విషయం తెలిసిందే. సీనియర్ సాఫ్ట్వేర్ ఇంచార్జ్ ఉస్మానియా యూనివర్సిటీ, జేఎన్టీయూ కు సంబంధించిన ప్రొఫెసర్ జడ్జీలుగా పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు 25 వేల రూపాయలు మరియు ప్రాజెక్టు గైడ్ కు 5000 రూపాయలు నగదు బహుమతిని 28వ తేదీ ఏప్రిల్ రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో ఇస్తారని శ్రీరామ్ కుమార్ మరియు ప్రాజెక్ట్ డైరెక్టర్ కే భానుచందర్ ఒక ప్రకటనలో తెలిపారు.



## విద్యుత్ వినియోగ దారుల వివరాలు ఆన్ లైన్ లో నమోదు....



**ఆలూర్ , ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందుటకు ఆలూర్ మండల కేంద్రంలోని మచ్చర్ల గ్రామంలో విద్యుత్ అధికారులు ప్రజలద్రారా ప్రజా పరిపాలన రిజిస్ట్రేషన్ నెంబర్, ఆధార్ కార్డ్, రేషన్ కార్డు, ఫోన్ నెంబర్, సర్వీస్ నెంబర్ తో పాటు ఆన్ లైన్ లో నమోదు చేశారు.ఎడి శ్రీధర్, ఏఈ శ్రవణ్ కుమార్ ,ఎల్ఐ కుమార స్వామి, లైన్మెన్ లు ముత్యం, రాజు , అజయ్, ఈ కార్యక్రమంలో మచ్చర్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జె.నరేష్ గాడు, మూత్ కాంగ్రెస్ పార్టీ షెక్ సమీర్,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగుల రవీందర్ రెడ్డి పై అను చిత వాక్యాలను చేస్తే సహించం.



**కోటగిరి, ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి ,**
కోటగిరి మండల కేంద్రంలో మైనార్టీ నాయకులు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎం ఏ వహీద్ హుస్సేన్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ ఇన్చార్జి ఏనుగు రవీందర్ రెడ్డి పై ఉమ్మడి డి సి సి బి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి తన స్థాయిని మరిచి మాట్లాడడం సరికాదని నాలుగుసార్లు శాసనసభ్యులుగా చేసిన రవీందర్ పై అనుచిత వాక్యాలను చేయడం ఇది సబబు కాదని బాన్సువాడ నియోజకవర్గం అభివృద్ధికై తోడ్పడుతున్న రవీందర్ పై అనుచిత వాక్యాలు చేస్తే ఖబర్దార్ అని అన్నారు బేషరతుగా క్షమాపణ చెప్పాలని మైనార్టీ నాయకులు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ విలేజ్ సెక్రెటరీ అయఖాన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు అయుబ్ అహ్మద్, ఫిరోజ్ ఖాన్, జమీర్ ఖాన్, మునీర్ ఖాన్, ఎస్. కె జలాల్, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి పోచారం శ్రీనివాస్ రెడ్డి...

- ఘనంగా మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు....



**రుద్రూర్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :**
బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి, పేద ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి అని బీఆర్ ఎస్ పార్టీ నాయకులు పత్తి లక్ష్మణ్ అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలల్లో బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మాజీ స్పీకర్, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి 75 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రుద్రూర్ గ్రామంలోని బస్టాండ్ ప్రాంగణంలో పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్ ఆధ్వర్యంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరినొకరు పంచుకుంటూ జన్మదిన వేడుకలను ఘనంగా జరుకున్నారు. నిరంతరం ప్రజల కోసం శ్రమించిన నాయకుడు, ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి పోచారం శ్రీనివాస్ రెడ్డి అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి నారోజీ గంగారాం, వైస్ ఎంపిపి నట్కరి సాయిలు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నేరుగంటి బాలరాజు, మాజీ విండో చైర్మన్ పత్తి రాము, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తోట్ల గంగారాం, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తోట సంగయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ప్రజా ప్రభుత్వం

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి



**నిజామాబాద్ అర్బన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 10:**
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారి ప్రజలకు మేలు జరిగే విధంగా బడ్జెట్లో కేటాయింపులు జరిగాయి. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మేలు చేసే విధంగా ఇచ్చిన మాట కొరకు ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి 53,196 కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క గారిని అభినందిస్తున్నాము.ఇచ్చిన మాటను మరిచిపోయేది కాదు కాంగ్రెస్ పార్టీ. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుంది.అందులో భాగంగానే ఇండ్ల నిర్మాణం కొరకు ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజల కొరకు గానీ, అన్ని వర్గాల అభివృద్దే ధ్యేయంగా నిధులు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తున్నాము.అదేవిధంగా రైతులను ఆదుకోవడానికి త్వరలోనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పడం, అదేవిధంగా వ్యవసాయానికి భారీ నిధులు కేటాయించడం రైతన్నకు మరింత ఊరటను కల్పిస్తుంది. రానున్న రోజుల్లో ప్రజల క్షేమమే ధ్యేయంగా ప్రజల కొరకే ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది.

## కోటగిరి పోతంగల్ ఘనంగా మండల కేంద్రాలలో మాజీ స్పీకర్, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

కోటగిరి, ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి.
బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి, పేద ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు పోచారం శ్రీనివాస్ రెడ్డి అని కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలాల బీఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎజాస్ ఖాన్ అన్నారు. కోటగిరి పోతంగల్ మండల కేంద్రంలో పలు గ్రామాలల్లో బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మాజీ స్పీకర్, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి 75 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు కోటగిరి గ్రామంలోని అంబేద్కర్ కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలాల పార్టీ మండల అధ్యక్షులు ఏజాస్ ఖాన్ , ఆధ్వర్యంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరినొకరు పంచుకుంటూ జన్మదిన వేడుకలను ఘనంగా జరుకున్నారు. నిరంతరం ప్రజల కోసం శ్రమించిన నాయకుడు, ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి పోచారం శ్రీనివాస్ రెడ్డి అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి శంకర్ పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హమీద్, కోటగిరి స్థానిక మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్, కోటగిరి వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షులు కూచి సిద్దు, పోతంగల్ సహకార సంఘం అధ్యక్షులు శాంతిశ్వర్ పటేల్, కోటగిరి గ్రామ అధ్యక్షులు అనిల్ కులకర్ణి, ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కోటగిరి ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ అద్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.




**కోటగిరి, ఫిబ్రవరి 10, ప్రజా జ్యోతి,**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోటగిరి లో 1974 నుండి 2000 సంవత్సరం వరకు చదువుకున్న పూర్వ విద్యార్థులచే ఆత్మీయ సమ్మేళనం తేదీ 11.2.2024 ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభం అవుతుందని కిడ్స్ అధ్యక్షులు తాటి వీరేశం శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటగిరి ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ లో గతంలో నమోదు అయిన మరియు ప్రస్తుతం నమోదు అయిన సభ్యులు అందరు హాజరు కావాలని కోరారు. పాఠశాలలో విధులు నిర్వహించిన పూర్వ ప్రధానోపాధ్యాయులు. మరియు ప్రస్తుత ప్రధానోపాధ్యాయు ల కు కిడ్స్ తరపున ఘన సన్మానం చేస్తున్నట్లు తెలిపారు. కిడ్స్ లో ఈ సంవత్సరం చేరిన సభ్యులతో పాటు గత సమ్మేళనంలో కార్యక్రమానికి విరాళాలు అందించిన వారికి కూడా సన్మానం చేయబడుతుంది అని వీరేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో పోల విఠల్ రావు,కట్టు నర్సింహ రావు, రాజేశ్వర్ పటేల్, మశెట్టి నర్సయ్య , బర్ల సత్యనారాయణ, వై. గంగారాం, ప్రభాకర్ రావు, వెంకన్న,గోవింద్ , రామ గౌడ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి

### బిఎల్ టియు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్

**నిజామాబాద్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 10:**
బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆధిపత్య కార్పోరేట్ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక వర్గం నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెను బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ బి ల్ టీ యూ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ పిలుపునిచ్చారు. ఈరోజు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిఎల్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ ఓంకార్ భవన్ లో జరిగిన సమావేశంలో బహుజన వామపక్ష కార్మిక సంఘాలైన అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య లుదజాయింట్ యాక్షన్ కమిటి జేఏసీ గా ఏర్పడి జాతీయ స్థాయిలో జరిగే సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ అన్ని జిల్లా కేంద్రాల్లో సదస్సులు, రౌండ్ టేబుల్ సమావేశాలు,బైక్ ర్యాలీలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో బిఎల్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ BLTU నాయకులు ప్రశాంత్,బి.ప్రసాద్, చిన్న గంగాధర్, అంజయ్య ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## మాజి స్పికర్ ను సన్మానించిన బోధన్ బి ఆర్ ఎస్ నాయకులు

బోధన్ ,,,,,10( ప్రజా జ్యోతి ) బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని శనివారం అయన స్వగృహం బాన్స్ వాడ లో శాలువా పూలమాలతో బోధన్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి సీసీ బి డైరెక్టర్ గిర్ధవర్ గంగారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వి ఆర్ దేశాయ్, మాజీ రైతు బంధు మండల్ కోఆర్డినేటర్ బుద్దె. రాజేశ్వర్, వైస్ ఎంపీపీ కోట. గంగారెడ్డి,భర్ది పూర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గాండ్ల. రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## నిజమైన భారతరత్నం మన బాహుబషా కోవిధుడు పీవీ

**నిజామాబాద్, ఫిబ్రవరి 10:(ప్రజా జ్యోతి)**
శుక్రవారం రోజు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఇందూరు శాఖ ఆధ్వర్యంలో బ్రాహ్మణ ముద్దు బిడ్డ బహుముఖ ప్రజ్ఞా శాలి అపర చాణక్యుడు ఆర్థిక సంస్కర్త భారత మాజీ ప్రధాని పీవీ నరసింహ రావు కు శుక్రవారం రోజు కేంద్ర ప్రభుత్వం "భారత రత్న " ప్రకటించడం తో నిజామాబాద్ జిల్లా బ్రాహ్మణ సంగం సభ్యులు బోర్గం చౌరస్తా లో ని పీవీ విగ్రహానికి పాలభిషేకం చేసి పూల మాల వేసి మీటాయిలు పంచుకున్నారు
సంఘం ప్రధాన కార్యదర్శి రొట్టె సురేష్ శర్మ మాట్లాడుతూ బ్రాహ్మణ ముద్దు బిడ్డ ఆర్థిక శాస్త్ర వేత్త వంగర కే వన్నె తెచ్చిన తెలంగాణ తేజంపీవీ నరసింహారావు కి "భారత రత్న "ప్రకటించిన శుభ సందర్భంగా కేంద్ర ప్రభుత్వనికి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి పుల్కల్ రమేష్, సభ్యులు కులకర్ణి రాజ్ కాంత్ రావు, లక్ష్మి నారాయణ భరద్వాజ్, రమేష్ కులకర్ణి,లక్ష్మణ్ వైరాగర్, హనుమంత్ రావు,లక్ష్మి కాంతరావు, మంచికంటి శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.